క్లుప్తంగా

14న కళా పురస్కార కార్యక్రమం

అద్దంకి: పట్టణంలోని శ్రీదేవి, భూదేవి సమేత మాధవస్వామి దేవాలయంలో ఈనెల 14న సాయంత్రం 4 గంటలకు పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కళాపురస్కార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో సినిమా నటుడు, నాట్యాచార్యుడు, గాయకుడు, వ్యాఖ్యాత, నృత్య సాహిత్య విశ్లేషకుడు డాక్టర్ కాజా వెంకట సుబ్రహ్మణ్యానికి కళా పురస్కారాన్ని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి సాహితీవేత్తలు, సాహిత్య ప్రియులతో పాటు అందరూ ఆహ్వానితులే అని తెలిపారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం



మాట్లాడుతున్న లైబ్రేరియన్ భాస్కరరెడ్డి

అద్దంకి: పుస్తక పఠనంతో విజ్ఞానం కలుగుతుందని లైబ్రేరియన్ సుగుణరావు అన్నారు. ఆయన స్థానిక బంగ్లా రోడ్‌లోని గ్రంథాలయంలో ఆదివారం చదవడం నాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి సాయిపబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజు, కొమ్మాలపాడు కెనరా బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ సాయి, రవీంద్రభారతి హెచ్‌ఎం ఎలీ్వ మోహన్, మంద జోసఫ్ హాజరయ్యారు. దీనిలో భాగంగా స్పోకెన్ ఇంగ్లిష్, స్టోరీ టెల్లింగ్, గణితం క్విజ్ పోటీలు నిర్వహించారు. మొదటి స్థానంలో నిలిచిన ప్రోణవిత, అఖిల్, రెండో స్థానంలో నిలిచిన సంతోష్ ఆసిఫ్ ఇస్మాయేల్, మూడో స్థానంలో నిలిచిన జోషితకు బహుమతులు అందజేశారు. సంతమాగులూరు గ్రంథాలయంలో గ్రంథపాలకుడు బాదం విజయభాస్కరరెడ్డి చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో 27 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు



వసంతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

చినగంజాం: మండల కేంద్రం చినగంజాంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ మందిరంలో శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం రాత్రి మహిళా భక్తులు లక్ష తులసీ పూజ నిర్వహించారు. ఆదివారం వలివేటి శ్రీనివాసరావు, జ్యోతి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించి, వసంతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

శింగరకొండ దర్శిని



అలంకరణలో ప్రసన్నాంజనేయ స్వామి

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం. ఉత్తరాయణం చైత్ర మాసం అనూరాధ నక్షత్రం చవితి తిథి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర ఆదివారం తెలిపారు. ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో కోటా సత్యమాంబదేవి

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్లు కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమ పూజలు, అఖండ హారతి పూజలు చేశారు. పలు గ్రామాల భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



తిమ్మాయపాలెంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో మండల జేసీఎస్ ఇన్‌చార్జి



మేదరమెట్లలో..



సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

గడప గడపలో జగన్‌పై ప్రజాభిమానం

- ఊరూరా 'జగనన్నే మా భవిష్యత్– మా నమ్మకం నువ్వే జగన్'
- మూడో రోజు ఎక్కడా తగ్గని ఉత్సాహం

జే.పంగులూరు/అద్దంకి రూరల్/మేదరమెట్ల/బల్లికురవ/అద్దంకి: జగనన్నతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక 10వ వార్డులోని కొత్తపసుమర్తి పాలెంలో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. జగనన్న పాలనలో అంతా మంచే జరుగుతుందని మళ్లీ జగనన్ననే కోరుకుంటున్నామని ప్రజలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌ను మద్దతు ఇవ్వాలని చైతన్య కోరారు. అనంతరం ఇంటింటికి జగనన్న స్టిక్కర్లు అంటిస్తూ బ్రోచర్లు అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

■ మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి వద్ద ప్రజలు ఈ ప్రభుత్వంలోనే మాకు ఎంతో మంచి జరిగిందని ప్రతి గ్రామంలో, ప్రతి గడపలో అవే మాటలు చెప్తున్నారని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు తెలిపారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా మూడో రోజు కార్యక్రమం నిర్వహించారు. బూదవాడ గ్రామంలో ఉపసర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకుడు గాదె బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి స్టిక్కర్ అతికించారు.



సూరేపల్లిలో ఇంటింటికీ తిరిగి బ్రోచర్లు పంపిణీ చేస్తున్న కన్వీనర్ శంకర్‌రెడ్డి

■ మేదరమెట్ల సచివాలయం–1 గాంధీనగర్ నందు వలంటీర్, కన్వీనర్, గృహసారథి ఇంటింటికీ వెళ్లి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు.

■ అద్దంకి మండల జేసీఎస్ ఇన్‌చార్జి ఇస్తర్ల వెంకటరావు ఆధ్వర్యంలో మండలంలోని తిమ్మాయపాలెంలో జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో జగనన్నకు మద్దతుగా నిలవాలని కోరారు. అనంతరం బ్రోచర్లు అందజేసి, మా నమ్మకం జగనన్నే స్టిక్కర్లను ఇంటింటికి అంటించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు దాల తిరుపతయ్య, అద్దంకి సురేష్, అడుసుమల్లి రామాంజనేయులు, నర్రా రాఘవరావు, గంద్రు చిరంజీవి, అడుసుమల్లి మురళీ, దాలా సుబ్బారావు, గండు చింపిరయ్య, అడుసుమల్లి రాంబాబు, రాధయ్య, అడుసుమల్లి రామాంజనేయులు, ఆదిలక్ష్మీ, వలంటీర్ అడుసుమల్లి నాగవీర శంకర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని 9వ సచివాలయం పరిధిలోని 17 వార్డులో కౌన్సిలర్ జబ్బార్ ఆధ్వర్యంలో, 12 వార్డులో మాభవిష్యత్ జగనన్నే కార్యక్రమం నిర్వహించారు.

■ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై గ్రామాల వారీగా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు అవగాహన కల్పించాలని జేసీఎస్ బల్లికురవ మండల ఇన్‌చార్జి టీ. నరేష్ కోరారు. సూరేపల్లి, యద్దనపూడి, వేమవరం గ్రామాల్లో ప్రభుత్వ పథకాల బ్రోచర్‌ల పంపిణీతో జగనన్నే మాభవిష్యత్ స్టిక్కర్లు అంటించారు. కన్వీనర్లు కోణుదుల శంకర్‌రెడ్డి, ఈర్తినేని పెద్దన్న తదితరులు పాల్గొన్నారు

ఈ ప్రభుత్వంలోనే మాకు మంచి జరిగింది..

యద్దనపూడి/పర్చూరు/కారంచేడు/చినగంజాం/మార్టూరు: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనపై ప్రజాస్పందన వెల్లువెత్తుతోందని జెడ్పీటీసీ చుండి లక్ష్మినారాయణమ్మ పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ అధిష్టానం ఆదేశాల మేరకు 'జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో భాగంగా మండలంలోని గన్నవరం గ్రామంలో వార్డు సచివాలయ కన్వీనర్లు, గహసారథులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం మంజూరుచేసిన పథకాలను వివరించారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ ధూళ్లిపాళ్ల వేణు, ఎంపీటీసీ గొట్టిపాటి సతీష్‌బాబు, సర్పంచ్ పల్లెపోగు అన్నమ్మ, ఉపసర్పంచ్ చెరుకూరి వేణు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని చింతపల్లిపాడు గ్రామంలో నాయకులు గోరంట్ల సాంబయ్య ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజాభిప్రాయ సర్వే చేపట్టి స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో కన్వీనర్ జంపాని కోటిసుబ్బారాయుడు, నాయకులు రావూరి వేణుబాబు, మారెళ్ల శ్రీధర్, యద్దనపూడి సర్పంచ్ వల్లేరు రేణక బాల కోటేశ్వరావు, మీనుగ అంకినీడు, నల్లపునేని వీరేంద్ర, వేణు, జాగర్లమూడి శ్రీనివాసరావు, బీ కష్ణ, బొంతు ప్రకాష్, నూకతోటి రాజేష్‌ఖన్నా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

■ గ్రామాల్లో ప్రతి ఇంటా జగనన్నే మా నమ్మకం కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని కారంచేడు మండల జేసీఎస్ కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్ అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన మండల కేంద్రమైన కారంచేడు కాలువ సెంటర్ ప్రాంతంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరిస్తూ వారి మనోభావాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో దగ్గుబాటి రామకృష్ణ, యార్లగడ్డ పాపారావు, గర్నెపూడి ప్రసాద్, యార్లగడ్డ కోటయ్య, వాసు, అంజి, సుధాకర్, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

■ చినగంజాం మండలం కొత్తపాలెం పంచాయతీలో వైఎస్సార్ సీపీ నాయకులు, గృహ సారథులు, వలంటీర్‌లు గడప గడపకు తిరిగి స్టిక్కర్‌లను అంటించారు. కార్యక్రమంలో కొత్తపాలెం ఎంపీటీసీ మరపాల రాంబాబు, రాష్ట్ర డైరక్టర్ కొల్లాటి ఏడుకొండలు, విక్రమ్, మేడికొండ సునీల్, సీనియర్ నాయకులు అక్కల చంద్రారెడ్డి, బొడ్డు కృష్టారెడ్డి, రమణారెడ్డి, వాటుపల్లి సుబ్బారావు నాయకులు పాల్గొన్నారు. చినగంజాం పంచాయతీలో నిర్వహించిన కార్యక్రమంలో పాదర్తి ప్రకాష్, నల్లమోపు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మాజీ ఉప ఎంపీపీ గెల్లి వెంకట లక్ష్మీనారాయణ, వలంటీర్‌లు పైడిపోగు వినోద్, సౌజన్య, కన్వీనర్‌లు దానియేలు, మేడికొండ ప్రసన్న, నూనె వెంకటేశ్వర్లు, ఎంవీ రామారావు, గృహసారథులు స్వప్న, బాల, రాజు, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

■ జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమాన్ని ఆదివారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంకొల్లు సచివాలయం–1 వార్డు నంబర్4 లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు ఆధ్వర్యంలో, జేసీఎస్ మండల కన్వీనర్ షేక్ మస్తాన్‌వలి నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలను గురించి గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బండ్ల వెంకట సుబ్బారావు, ధనుంజయరాజు, ఉస్మాన్, సయ్యద్ ఖలీల్, వలంటీర్ షేక్ కరిష్మా, షేక్ ముబీనా, షేక్ చాందినీ, షేక్ అస్మత్, గృహసారథులు మొహిద్దీన్, పర్వీన్, కోఆప్షన్ సభ్యులు సుభాని, బాబుల్లా, షమీమ్, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు: మార్టూరు గన్నవరం రోడ్డులో మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి ఆధ్వర్యంలో పీర్లచావిడి ఏరియాలో ఇంటింటికి తిరిగి మా నమ్మకం నీవే నంటూ స్టిక్కర్ల అంటించి స్థానికులతో మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శి గడ్డం మస్తాన్‌వలి, సులేమాన్, 2వ వార్డు కన్వీనర్ మస్తాన్‌వలి, వార్డు మెంబర్ హబీబుల్లా, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.



ఇంకొల్లులో నాయకులు, గృహ సారథులు, వలంటీర్‌లు



కొత్తపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న కన్వీనర్‌లు, గృహసారథులు



కారంచేడులో ఇంటింటికీ స్టిక్కర్లు అంటిస్తున్న మండల జేసీఎస్ కన్వీనర్



గన్నవరంలో కుటుంబ సభ్యులకు కరపత్రాలు అందిస్తున్న జెడ్పీటీసీ లక్ష్మినారాయణమ్మ



చింతపల్లిపాడులో ఇంటికి వెళ్లి స్టికర్ అతికిస్తున్న నాయకులు



మార్టూరులో స్టిక్కర్‌లు ప్రదర్శిస్తున్న నాయకులు

మరణాన్ని జయించిన మృత్యుంజయుడు క్రీస్తు



వేటపాలెంలో పూర్వీకుల సమాధులను అలంకరిస్తున్న క్రైస్తవులు



ఉడ్‌నగర్ సమాధుల తోటలో తమ పితరులను స్మరించుకుంటున్న క్రైస్తవులు

- ఘనంగా ఈస్టర్ పండుగ
- ప్రత్యేక ప్రార్థనలు చేసిన క్రైస్తవులు

యద్దనపూడి/పర్చూరు/చినగంజాం/మార్టూరు/కారంచేడు: ఏసు క్రీస్తు శిలువ వేయబడి తిరిగి లేచిన గుర్తుగా జరుపుకునే ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. యద్దనపూడి మండలంలో ఈస్టర్ పండుగను పురస్కరించుకొని చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ఆలంకరించారు. వేకువజామునే తమ పూర్వీకుల సమాధులను ప్రత్యేకంగా అలంకరించి ప్రార్థనలు చేశారు. అనంతరం చర్చిల్లో మరణాన్ని జయించిన మృత్యుంజయుడు ఏసుక్రీస్తును స్తుతిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని గన్నవరం, యనమదల, సూరవరపుపల్లి, అనంతవరం, చింతపల్లిపాడు గ్రామాల్లో ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. పూనూరులోని సూగాలీ తండా బేతేలు ప్రార్థనా మందిరంలో, లూథరన్ ఇవాంజికల్ చర్చిలో, యద్దనపూడిలోని ఎపీఫనియా క్రీస్తు లూథరన్ దేవాలయంలో రెవరెండ్ బోంతు రాజేష్, రెవరెండ్ రీచర్డ్స్ పచ్చా దైవ సందేశాన్ని అందించారు. పండుగను పురస్కరించుకొని ఆయా చర్చిల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

■ ఏసుక్రీస్తు ఈలోకంలో మానవ రూపంలో జన్మించి పాపుల కోసం శిలువలో మరణించి, సమాధి చేయబడి మూడవ దినాన తిరిగి లేచుటనే ఈస్టర్ పండుగగా జరుపుకుంటామని కారంచేడులోని లూర్దుమాత చర్చి విచారణ గురువులు ఫాదర్ గుణశేఖర్ అన్నారు. గత 40 దినాలుగా లూర్దుమాత చర్చి సంఘంలో క్రైస్తవులు ఉపవాస ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఫాదర్ తంబి, ఫాదర్ తంబి జోసఫ్, ఫాదర్ ఏసురాజు, ఫాదర్ ఇగ్నీషియస్, సిస్టర్స్, పాల్గొన్నారు.

ఏసు క్రీస్తు లోకరక్షకుడు..

అద్దంకి/అద్దంకి రూరల్/బల్లికురవ/జే.పంగులూరు/మేదరమెట్ల: నియోజకవర్గ వ్యాప్తంగా ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు. అద్దంకి పట్టణంలోని పసుమర్తిపాలెంలోని డాక్టర్ క్లౌ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చి, కట్టకిందపాలెంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చి, గరటయ్య కాలనీలోని చర్చితో పాటు, అన్ని చర్చిల్లోనూ, మండలంలోని తిమ్మాయపాలెం, రామాయపాలెం, బొమ్మంపాడు, మణికేశ్వరం, కొంగపాడు, చక్రాయపాలెం, మోదేపల్లి, కుంకుపాడు, కొటికలపూడి తదితర గ్రామాల్లో ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పట్టణంలోని క్లౌ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ ఏసుబాబు గుండ్లకమ్మ నదీ తీరంలో సూర్యోదయ ఆరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుబాబు మాట్లాడుతూ దేవునికి మరణం లేదని, ఆయన మరణాన్ని జయించాడని చెప్పారు. పట్టణ వీధుల నుంచి ర్యాలీగా చర్చి వద్దకు చేరి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

■ సర్వమానవాళికి లోకరక్షకుడైన ఏసుక్రీస్తు మాటలు ఆదర్శనీయమని చర్చి పాస్టర్‌లు సురేష్, సుబ్బారావు, ఎం అబ్రహాం అన్నారు. ఈస్టర్ సందర్భంగా బల్లికురవ, వల్లాపల్లి, కొణిదెన, ఉప్పుమాగులూరు, నక్కబొక్కలపాడు, మల్లాయపాలెం, వైదన గ్రామాల్లో ప్రార్థనలు చేపట్టారు.

ఏసుక్రీస్తు మరణ పునరుర్థానమే 'ఈస్టర్'

చీరాల రూరల్/వేటపాలెం: ప్రభువైన ఏసుక్రీస్తు చనిపోయి మూడో దినం ఆదివారం పునరుర్థానం చెందుతాడని క్రైస్తవులు ప్రగాఢ విశ్వాసం, అలానే మృతి చెందిన తమ పితరులు కూడా సజీవులుగా లేస్తారని తలంచిన విశ్వాసులు తెల్లవారుజామునే నిద్రలేచి తమ పితరుల సమాధుల వద్దకెళ్లి రకరకాల పూలతో అలకంరించి వారిని భక్తి శ్రద్ధలతో స్మరించుకుంటారు. చీరాలలో క్రైస్తవ విశ్వాసులకు చెందిన సమాధులు జయంతిపేట, పేరాల ఆనందపేట, శృంగారపేట, ఉడ్‌నగర్, హారిస్‌పేట, ప్రాంతాల్లో ఉన్నాయి. వేటపాలెం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో క్రైస్తవులు ఈస్టర్ పండగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.



గుండ్లకమ్మ నది వద్ద ప్రార్థన చేస్తున్న పాస్టర్ ఏసుబాబు



కారంచేడులో ఈస్టర్ ప్రార్థనల్లో పాల్గొన్న ఫాదర్ గుణశేఖర్, చర్చి ఫాదర్లు



బల్లికురవలో ప్రత్యేక ప్రార్థనలు

గుంటూరు చానల్ పొడిగింపునకు నిధులు ఇవ్వాలి



ఆమంచికి వినతి పత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

పర్చూరు: గుంటూరు చానల్‌ను పర్చూరు వరకు పొడిగించుటకు నిధులు మంజూరు చేయించాలని నల్లమడ రైతు సంఘం నాయకులు కొల్లా రాజమోహనరావు, కోట హరిప్రసాద్‌లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్‌ను కోరారు. ఆదివారం పందిళ్లపల్లి గ్రామంలోని ఆయన స్వగృహంలో ఆమంచిని కలిసిన 21 మంది రైతులు తమ సమస్యలను విన్నవించారు. అనంతరం ఆయనకు వినతి పత్రం అందజేశారు. గుంటూరు చానల్ పర్చూరు వరకు పొడిగించాలన్న రైతాంగ ఆందోళన ఫలితంగా 2019లో రూ.274.53 కోట్ల పరిపాలన అనుమతి లభించిందని, అయితే నిధులు విడుదల కాలేదని, రైతుల ఆందోళన తరువాత ప్రభుత్వం సర్వేలు చేసి టెండర్‌లు పిలిచిందని ఆయనకు వివరించారు. వారి సమస్యను విన్న ఆమంచి సానుకూలంగా స్పందించి నిధులు విడుదలకు తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీ సరళాదేవి, లావు టౌడేశ్వరి, బోడావుల కృష్ణకుమారి, పర్వతనేని భూలక్ష్మి, కే నిర్మల, చాగంటి రామసీతమ్మ,డీ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కృష్ణచైతన్య

40 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక

అద్దంకి రూరల్: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులైన అద్దంకి బలిజపాలేనికి చెందిన 40 కుటుంబాలు ఆదివారం రాత్రి రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య, మాజీ ఎమ్మెల్యే బీసీహెచ్ గరటయ్య సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరారు. బలిజపాలెంలోని 6, 9, 10 వార్డులకు సంబంధించిన ధర్మవరపు భాస్కరరావు, అచ్యుత శ్రీనివాసరావు, మేడిగినేని శంకర్, నర్రావుల రేష్, ధర్మవరపు వాసు, ధర్మవరం రజని తోపాటు 40 కుటుంబాలను కృష్ణచైతన్య పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, వైస్ చైర్మన్ దేసు పద్మేష్, లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం ట్రస్ట్‌చైర్మన్ నర్రావుల కొండలు, అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరక్టర్ కొల్లా భువనేశ్వరీ, స్థానిక నాయకులు సందిరెడ్డి రమేష్, కాకాని రాధాకృష్ణమూర్తి, పూనూరి నరేంద్ర, చిన్నిశ్రీమన్నారాయణ, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.